

జేఎన్‌టీయూ కాలేజీ ప్రిన్సిపాల్‌తో చర్చిస్తున్న సుజుకీ కంపెనీ ప్రతినిధులు

## జేఎన్‌టీయూలో సుజుకీ ఇన్నోవేషన్ సెంటర్!

- కోర్ బ్రాంచిల విద్యార్థులకు నైపుణ్య, ఉపాధి శిక్షణ
- వర్సిటీ అధికారులతో ఆ కంపెనీ ప్రతినిధుల చర్చలు
- ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించే అవకాశం

హైదరాబాద్ సిటీ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు జపాన్‌కు చెందిన మోటార్ వాహనాల తయారీ కంపెనీ సుజుకీ ముందుకొచ్చింది. ఈ మేరకు సోమవారం ఆ సంస్థ ప్రతినిధులు జేఎన్‌టీయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీ నర్సింహారెడ్డితో భేటీ అయ్యారు. మెకానికల్, మెటలర్జికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు జపాన్‌లోని సుజుకీ, మిత్సుబిషి, టయోటా, హోండా, నిస్సాన్ వంటి కంపెనీల్లో మెరుగైన ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రిన్సిపాల్‌ను కలిసిన వారిలో సుజుకీ కంపెనీ ప్రతినిధులు మంసుకి ఆకీ, నయోకీ నమోటో ఉన్నారు. కాగా ఐఐటీల్లోనే కాకుండా జేఎన్‌టీయూ వంటి సాంకేతిక విద్యాసంస్థల్లోనూ ఇన్నోవేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సుజుకీ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. కోర్ బ్రాంచ్‌ల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఒక్క క్లిక్‌తో కాలేజీల సమాచారం

## ఎప్‌సెట్ అభ్యర్థుల కోసం ఉన్నత విద్యామండలి చర్యలు

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : 'ఎప్‌సెట్ ఫలితాలు రాగానే తల్లిదండ్రులు, విద్యార్థులకు ఒకటే టెన్షన్. ఏ ర్యాంకుకు.. ఏ కాలేజీలో.. ఏ కోర్సులో సీటు వస్తుంది? అని సందేహాలు ఉంటాయి. ఏ కాలేజీ మంచిది? వాటిల్లో ఫీజులెలా ఉంటాయి? ప్లేస్‌మెంట్స్ పరిస్థితేంటి? అనే అంశాలు అడ్మిషన్ తీసుకోవడంలో కీలకంగా మారుతాయి. ఇవన్నీ తెలుసుకోవడానికి చాలా శ్రమించాల్సి ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ సమాచారం మొత్తం ఒకే చోట అందించేందుకు వీలుగా ఉన్నత విద్యామండలి వెసులుబాటు చర్యలు చేపట్టింది. ఎప్‌సెట్ కౌన్సెలింగ్ వెబ్‌సైట్‌తో కాలేజీల వెబ్‌సైట్ల



నించేలా అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఈ వెసులుబాటు వల్ల కాలేజీల పూర్తి సమాచారం, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, ట్యూషన్, హాస్టల్ ఫీజులు, ప్లేస్‌మెంట్స్ హిస్టరీ, న్యాక్ గ్రేడింగ్ గురించి తెలుసుకోవచ్చని, విద్యార్థులు, తల్లిదండ్రులకు శ్రమ తప్పుతుందని విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ

## ఈ-సెట్ కౌన్సెలింగ్ నేటి నుంచి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో మంగళవారం నుంచి ఈ-సెట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు కేంద్రాలతో పాటు వర్సిటీలోనూ ఈ కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. ఇప్పటికే ఇందుకోసం స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరవుతారన్నారు. తమ సిబ్బంది సర్టిఫికెట్లు పరిశీలిస్తారన్నారు. ఉదయం 10గంటల నుంచి ... తుందని ... నసాగు

## ఎప్‌సెట్ కౌన్సెలింగ్ సందేహాలపై హెల్ప్‌లైన్

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్, ఈసెట్, ఐసెట్ కౌన్సెలింగ్‌లకు సంబంధించిన సందేహాలను తీర్చేందుకు ఉన్నత విద్యామండలి తొలిసారిగా హెల్ప్‌లైన్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చింది. మాసబ్‌ట్యాంకులోని ఎప్‌సెట్ ప్రవేశాల కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6 వరకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారులు, నిపుణులు అందుబాటులో ఉండి సమాధానాలిస్తారని విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. త్వరలో విద్యాపరమైన సందేహాలను తీర్చేందుకు సబ్జెక్టు నిపుణులను అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యార్థులు 7660009768, 7660009769 నంబర్లకు ఫోన్‌చేసి అనుమానాలను తీర్చుకోవచ్చన్నారు. tgcets.telangana@gmail.com కు సందేహాలను పంపితే సమాధానాలిస్తామని వివరించారు.

## 21న జేఎన్‌టీయూహెచ్‌లో సదస్సు

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ విద్యపై అవగాహన కల్పించేందుకు, విద్యార్థుల సందేహాలను తీర్చేందుకు జేఎన్‌టీయూహెచ్‌తో కలిసి ఈ నెల 21న అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఉన్నతవిద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. జేఎన్‌టీయూహెచ్ వేదికగా సదస్సు ఉంటుందని పేర్కొన్నారు.

## పీజీ ఇంజినీరింగ్ సెట్ ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి పీజీఈసెట్ ఆన్‌లైన్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు రెండు విడతల్లో 12,446 మందికి 11,626 మంది హాజరయ్యారని కన్వీనర్ అరుణకుమారి తెలిపారు. ఈ నెల 19వ తేదీతో ఈ పరీక్షలు ముగుస్తాయి.

# పీజీ కోర్సులకు రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల ప్రవేశాలు అధికారుల కసరత్తు ప్రారంభించారు. ఈ నెల 13న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్‌తో పాటు ఇతర అధికారులు, వివిధ వర్సిటీల వీసీలు, సీపీగెట్ కన్వీనర్, ఇతర అధికారులు చర్చించి 18న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

గతంలో కేవలం పత్రికల్లో ప్రకటన జారీ చేసి పీజీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించే వారు. కానీ ఈసారి నోటిఫికేషన్ గతేడాది కంటే నెల రోజులు ఆలస్యమైంది. ఇతర కోర్సుల (లాసెట్, ఎడ్‌సెట్, ఐసెట్, పీజీఈసెట్, పీఈసెట్) నోటిఫికేషన్ ఏప్రిల్‌లో విడుదలై పరీక్షల ఫలితాలను కూడా ప్రకటించగా సీపీగెట్ ప్రక్రియ వెనుకబడింది. దీంతో దరఖాస్తుల స్వీకరణ, ప్రవేశ పరీక్షలు, ఫలితాలు, కౌన్సెలింగ్ తరగతుల ప్రారంభం, సెమిస్టర్ పరీక్షలు వాటి ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ కారణంగా పీజీ కోర్సుల విద్యా సంవత్సరం గాడితప్పింది. ఇదిలా ఉండగా కొన్ని వర్సిటీలు, అటానమస్ కాలేజీల్లో డిగ్రీ పరీక్షలు, ఫలితాల విడుదలలో జాప్యం వలన టీజీ సీపీజీఈటీ-2025 నోటిఫికేషన్ ఆలస్యంగా విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. కానీ డిగ్రీ అర్హతతో ఇతర సెట్లను నిర్వహించిన విషయాన్ని ప్రస్తావించడం లేదు.

### రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

రాష్ట్రంలోని 8 వర్సిటీల్లో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఇతర పీజీ, ఐదేళ్ల కోర్సుల్లో ప్రవేశాలకు జరిగే ఎంట్రన్స్ టెస్టుకు రేపటి నుంచి(18న) ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. పీజీ కోర్సుల్లో ఒక్క సబ్జెక్టుకు ఓసీ, బీసీలకు రూ.800, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌కు రూ.600, అదనంగా మరో సబ్జెక్టుకు దరఖాస్తు చేస్తే రూ.450 చెల్లించాలని అధికారులు తెలిపారు. 45 సబ్జెక్టులకు వచ్చే నెల 17 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు.